క్లుప్తంగా

పీఆర్టీయూ సంబురాలు



మహబూబాబాద్ అర్బన్: వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి ఘన విజయంపై జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పీఆర్టీయూ ఉపాధ్యాయులు గురువారం సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోతు చిట్టిబాబు, హెచ్‌ఎం పొడుగు నర్సయ్య, హెచ్‌డబ్ల్యూఓ అనిత, ఉపాధ్యాయులు సుగుణ, శారద, జయమ్మ, హరికృష్ణ, వెంకన్న, రవీందర్ పాల్గొన్నారు.

హుస్సేన్‌నాయక్‌కు సన్మానం



మహబూబాబాద్ అర్బన్: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ పుట్టినరోజు పురస్కరించుకొని జిల్లా బీజేపీ నాయకులు హైదరాబాద్‌లో హుస్సేన్‌నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి గురువారం శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌సుందర్ శర్మ, గద్దం అశోక్, సిరికొండ సంపత్, వీరమల్ల ప్రేమ్ రాయుడు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయ భూమి పూజ గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మురళీనాయక్ హాజరై పెద్దమ్మతల్లి నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి ఆశీర్వాదం అందరికీ కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొడుగు ఉపేందర్, వెంకన్న, పిట్టల వెంకన్న, కృష్ణ, చిట్టోజు రవీంద్రాచారి, కొండ్రెడ్డి మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో సిట్టింగ్..!

పెద్దవంగర: పోలీస్‌స్టేషన్‌లో మద్యం తాగుతున్న విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పెద్దవంగర మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మద్యం పార్టీలో హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్ కలిసి పాల్గొన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో గురువారం హల్‌చల్ చేసింది. ఈ పార్టీ ఎక్కడనేది స్పష్టత లేదు. దీనిపై స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్‌ను వివరణ కోరగా సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్ అయిన దృశ్యాలు మా దృష్టికి వచ్చాయి. ఈ విషయంను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

వీరన్న సన్నిధిలో ఎస్పీ నాగరాజు పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఏఐజీ(అడ్మిన్ డీజీపీ కార్యాలయం) ఎస్పీ డి.నాగరాజు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజునాయక్, మల్లిశెట్టి వేణు, శ్రీనివాస్, బాదె వెంకన్న, చిత్తనూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

టీ సైడ్ యూనివర్సిటీ అధ్యక్షుడిగా జయపురం వాసి



గణేష్

నర్సింహులపేట: ఉన్నత చదువుల కోసం ఇంగ్లాండ్ దేశంలోని లండన్ పట్టణంలో టీ సైడ్ యూనివర్సిటీలో ఎంఎస్ సెకండియర్ చదువుతున్న నర్సింహులపేట మండలంలోని జయపురానికి చెందిన పోశాల శ్రీనివాస్, మీనా దంపతుల కుమారుడు గణేష్ యూనివర్సిటీలో ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఇతర దేశంలో యూనివర్సిటీకి అధ్యక్షుడిగా ఎన్నిక విషయం తెలియగానే గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఇంకిన జలాలు.. ఎండిన పొలాలు

- పంటలకు నీరందక లబోదిబో అంటున్న రైతులు
- ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలని కోరుతున్న అన్నదాతలు



నర్సింహులపేట: జయపురం శివారులో నీరు లేక ఎండిపోయిన ఆకేరు వాగు

నర్సింహులపేట: మండలంలోని కొమ్ములవంచ, జయపురం, రామన్నగూడెం, కౌసల్యాదేవిపల్లి, బొజ్జన్నపేట, ముంగిమడుగు గ్రామాల శివారులోని ఆకేరు వాగు నీరు లేక ఎండిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని జయపురం, కౌసల్యాదేవిపల్లి, ముంగిమడుగు చెక్‌డ్యాంలు తీవ్ర వరద ఉధృతికి తెగిపోయింది. దీంతో సాగు చేసిన పొలాలకు నీళ్లు లేక రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. అప్పులు చేసి, పెట్టుబడి పెట్టిన అన్నదాతలు లబోదిబోమంటున్నారు. నాట్లు వేసి రెండు నెలలు దాటడం, వాగులో నీరు లేకపోవడంతో వాగు పక్కన వేసిన పొలాలు పొట్ట దశకు చేరడంతో నీళ్లు లేక ఎండిపోతున్నాయి. ఎండలు తీవ్రంగా ఉండడంతో కొమ్ములవంచ ఆయకట్టుతోపాటుగా వాగులో నీళ్లు లేక ఆయా గ్రామాల్లోని శివారులో వాగు పక్కన మోటార్లతో సాగయ్యే సుమారు వెయ్యి ఎకరాల వరకు నీళ్లు అందడం లేదు. రైతుల సంక్షేమం కోసం కోట్లాది రుపాయలు వెచ్చించి నిర్మాణం చేసిన చెక్‌డ్యాంలు తెగడం, వాగులో నీళ్లు లేకపోవడంతో వేసిన పంటలు ఎండుతున్నాయని, వెంటనే చెక్‌డ్యాంలు మరమ్మతులు చేయించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

ఎర్రబారిన పొలాలు

డోర్నకల్: సీరోలు మండల పరిధిలోని మన్నెగూడెం శివారులోని పంటపొలాలు నీరందక ఎండుతున్నాయి. ఎండలతో భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చాలా సంవత్సరాల తరువాత వ్యవసాయ బావుల్లో రైతులు పూడికతీత పనులు చేపడుతున్నారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీరు వస్తుందని ఎదురుచూస్తున్న రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి. మన్నెగూడెంకు చెందిన బానోత్ పర్ల రెండెకరాల సొంత భూమితోపాటు నాలుగెకరాల భూమిని కౌలుకు తీసుకొని వరి సాగు చేశాడు. తీవ్రమైన ఎండలతో వ్యవసాయ బావిలో నీరు అడుగంటగా ఆరెకరాల పొలం బీటలు బారి పంట ఎండింది. రూ.1.3లక్షలు కౌలు చెల్లించి వరి పంట సాగు చేశాసినట్లు వాపోయాడు.



డోర్నకల్: మన్నెగూడెం సమీపంలో ఎండిన పొలాన్ని చూపుతున్న బానోత్ పర్లా దంపతులు



డోర్నకల్: చుక్క నీరు రాని ఎస్సారెస్పీ కాల్వ

పంటలకు నీరందించాలి



జయపురం శివారు ఆకేరు వాగు పక్కన 5ఎకరాల భూమి ఉంది. ప్రతి సంవత్సరం వరి సాగు చేస్తున్నా. గత సంవత్సరం భారీ వర్షాలకు చెక్‌డ్యాంలు తెగడంతో వాగులో చుక్క నీరు లేదు. నీళ్లు లేక పొట్ట దశలో ఉన్న పొలం ఎండిపోతోంది. సుమారుగా రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టాను. ప్రభుత్వం చెక్‌డ్యాంలకు మరమ్మతులు చేపట్టి పంటలకు నీరందేలా చూడాలి.

– వీరబోయిన మల్లయ్య, రైతు, జయపురం

వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం



తొర్రూరు: సంబురాలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

తొర్రూరు: రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పాగా వేస్తుందని బీజేపీ అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి కొల్పుల శంకర్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిలో విజయం సాధించడాన్ని హర్షిస్తూ గురువారం డివిజన్ కేంద్రంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ మూడు స్థానాల్లో రెండింటిలో బీజేపీ విజయం సాధిందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో ఇదే ఒరవడిని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేష్, రచ్చ కుమార్, రాంబాబు, రవిబాబు, యాకయ్య, విష్ణువర్ధన్, కొండ యాకయ్య, శేఖర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

గార్ల: రాష్ట్రంలో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలిచినందుకు గురువారం గార్లలో బీజేపీ పార్టీ నాయకులు స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ మైనారిటీ మోర్చా కార్యదర్శి విమల్‌కుమార్ జైన్, పార్టీ మండల అధ్యక్షుడు నక్క శివకృష్ణ, నాగరాజు, వెంగలి బుచ్చిబాబు, అజ్మీర దేవా, రాంబాబు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో నలంద ప్రభంజనం



మానస 8.69 జీపీఏ



అమృత 8.69 జీపీఏ



జాగృతి 8.60 జీపీఏ

మహబూబాబాద్ అర్బన్: కాకతీయ విశ్వవిద్యాలయం 1, 3, 5వ సెమిస్టర్ ఫలితాల్లో జిల్లా కేంద్రానికి చెందిన డిగ్రీ విద్యార్థులు అత్యధిక మార్కులు జీపీఏ సాధించారని కళాశాల చైర్మన్ నూకల శ్రీరంగారెడ్డి, కరస్పాండెంట్ డాక్టర్ జోలి సత్యనారాయణ, డైరెక్టర్ జోలి సాధన, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ గురువారం తెలిపారు. బీఎస్సీ గణిత విభాగంలో కోడి మానస 9.2, రాపర్తి అమృత 8.69, చల్లా జాష్యా 8.16, రామగిరి హెమ 8.30 షిఫ్రిన్ 8.30, యల్లమందల తేజస్వీ 8.11, కోవెల చందన 8.03, గ్రేడ్‌లు సాధించారు. బీఎస్సీ, బీజెడ్సీ సైన్స్ విభాగంలో కట్ల మానస 8.06, శ్రీరామోజు జాగృతి 8.60, సంద రుచిత 7.84, తాళ్ల అనుష 7.81, మహ్మద్ ఆసిన్‌బేగం 7.79, చిటారి రమ్య 7.38 గ్రేడ్‌లు వచ్చాయన్నారు. బీకాం కంప్యూట్ విభాగంలో చింత హర్షిత 8.40, బానోతు అంకిత 8.32, దేశబోయిన పవన్ కుమార్ 7.93, తీగల రామకృష్ణ 7.86, జాహ్నవి 7.62, లోయ ప్రణిత 7.75 గ్రేడ్లు, బీఏ విభాగంలో మహ్మద్ సమయ్య 7.68, నరేటి వర్షిత 7.53, వాంకుడోతు సోనియా 7.48, మోడెం అంజన 7.42, భూక్య నందిని 7.41 గ్రేడ్లు సాధించారన్నారు.

మహిళల హక్కుల కోసం ఉద్యమిద్దాం..

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి



మాట్లాడుతున్న కాసు మాధవి

నెహ్రూసెంటర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జిల్లాస్థాయి మహిళా సదస్సు దార స్నేహబిందు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో గౌరవంగా జీవించడం, పని, ఉద్యోగ భద్రత, ఉపాధి, సమాన పనికి సమాన వేతనం, శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ సదస్సులో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంట ఉపేందర్, ఆకుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, బెస్త సంపూర్ణ, లలిత, సంధ్య, సలీమా, జ్యోతి, శ్రావణి, ఉమ, వీరలక్ష్మీ, అనురాధ, కాంతి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను నిర్మించాలి



రాస్తారోకో చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కురవి: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బస్టాండ్ ఎదురుగా ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. కురవిలో శిథిలావస్థలో ఉన్న హైస్కూల్‌ను కూల్చిన స్థలంలో జూనియర్ కళాశాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ చదవాలంటే ఖమ్మం, వరంగల్, మానుకోటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొని ఉందని తెలిపారు. కళాశాల ఉంటే ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కొలిపాక వీరేందర్, గణేష్, వాసు, వినయ్, మనీష్, రామ, నందీశ్వర్, వంశీ, అరుణ్ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు: మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

తొర్రూరు: ప్రతీ ఎల్‌ఆర్‌ఎస్ బాధితులు వారి భూములను చట్టబద్ధత చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శాంత కుమార్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లే అవుట్ రెగ్యులరేషన్ స్కీంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా డీపీఆర్‌ఓ రాజేంద్ర ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్‌తో కలిసి చేపట్టారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై స్థానికులకు పలు సూచనలు చేశారు. ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మరిపెడ రూరల్: ఎల్‌ఆర్‌ఎస్‌లో దరఖాస్తు చేసుకున్న వారు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ.. మరిపెడ మండలంలో మొత్తం 647 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు ఉన్నాయన్నారు. వాటి పరిష్కారం కోసం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని పురుషోత్తమాయగూడెంలో 73 దరఖాస్తులుండగా, నేడు ఎల్‌ఆర్‌ఎస్ సేకరణ కార్యక్రమంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ధరలను అనుసరించి ఎల్‌ఆర్‌ఎస్ పన్ను ఉంటుందని, అనధికార లే అవుట్ల వివాధాలను పరిష్కరించుకునేందుకు ఎల్‌ఆర్‌ఎస్ దోహదపడుతుందని ఎంపీడీఓ తెలిపారు.

క్రైం కార్నర్..

రైలునుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కేసముద్రం: రైలునుంచి పడి ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కేసముద్రం మండలం ఇంటికన్నె రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. ఇంటికన్నె-కేసముద్రం రైల్వేస్టేషన్‌ల మధ్య 418/26-28 కిలోమీటర్ వద్ద డౌన్‌లైన్‌లో ఉదయం వెళ్లిన ఓ రైలు నుంచి గుర్తు తెలియని వ్యక్తి ఫుట్‌డోర్ నుంచి జారి పడ్డాడు. దీంతో అతడి నడుము వద్ద తెగడంతో కాళ్లు, శరీరం వేరై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు, గుర్తింపు పత్రాలు లేవని, మృతుడి వయస్సు 35–40 వరకు ఉంటుందన్నారు. నలుపు రంగు లోయర్, పసుపు రంగు టీషర్ట్ ధరించి ఉన్నాడని, 5.2ఎత్తు, చామన చాయ రంగుతో బొద్దుగా ఉండి, కుడిపక్క చాతిపై వీటీ అనే పచ్చబొట్టు ఉన్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు. ఈమేరకు మృతదేహన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.

భార్యతో గొడవపడి.. భర్త ఆత్మహత్య

బయ్యారం: భార్యతో గొడవపడిన భర్త ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేటలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన జలగం అన్వేష్(33) భార్యతో ఉదయం ఘర్షణ పడ్డాడు. ఈ ఘర్షణను దృష్టిలో ఉంచుకొని ఇంట్లో ఎవరూ లేనప్పుడు సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈమేరకు మృతుడి తల్లి ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

చెట్టుకు ఢీకొన్న ద్విచక్రవాహనం.. యువకుడి దుర్మరణం

మంథని: మంథని మండలం బిట్టుపల్లి గ్రామ మూలమలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్‌కు చెందిన ఒకరు మృతి చెందగా.. హైదరాబాద్‌కు చెందిన మరొకరు గాయపడ్డారు. ఎస్సై రమేశ్ కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని గచ్చిబౌలికి చెందిన ఆరుగురు యువకులు ముత్తారం మండలం ఖమ్మంపల్లిలో తమ మిత్రుడి సోదరి వివాహం కోసం వచ్చారు. గురువారం వివాహం అనంతరం ఫంక్షన్ హాల్ నుంచి మూడు ద్విచక్రవాహనాలపై తిరిగి మిత్రుడి ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్గ మధ్యలో మలుపు వద్ద ఓ బైక్ చెట్టుకు ఢీకొనడంతో గుండపాక ఉదయ్(24)అక్కడిక్కడే మృతిచెందాడు. బైక్ ఉన్న మరో యువకుడు పుట్టని గణేశ్‌కు గాయాలయ్యాయి. మృతుడు ఉదయ్ మహబూబాబాద్‌కు చెందిన వ్యక్తికాగా.. హైదరాబాద్‌లో ఉంటున్నట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన గణేశ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు.

సమాజంలో రచయితల పాత్ర కీలకం

మహబూబాబాద్: సమాజంలో కవులు, రచయితల పాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో గురువారం రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు బాణాల వీరయ్యచారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎర్రోజు లక్ష్మణాచారి, సోమయ్య, మోహన్‌రావు, రత్నమాచారి పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

చిన్నగూడూరు: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అధికారులు లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలి అనే అంశంపై ఎంపీడీఓ రామారావు, హౌజింగ్ ఇంజినీర్ లాల్‌సాహెబ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

సమాన హక్కులు కల్పించాలి

నెల్లికుదురు: మహిళలకు అన్ని రంగాలల్లో సమాన హక్కులు కల్పించాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ భవనంలో ఈనెల 8న నిర్వహించే సదస్సుకు మహిళల పాల్గొనాలని కోరారు.

మహిళా సదస్సును విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: అంతర్జాతీయ మహిళ పోరాట దినోత్సవం సందర్భంగా ఈనెల 8 టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత పిలుపునిచ్చారు.

మహిళా శక్తిని చాటాలి

దంతాలపల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలను ప్రతి గ్రామంలో నిర్వహించి మహిళా శక్తిని చాటాలని పీఓడబ్ల్యూ అధ్యక్షురాలు తిరుపతక్క అన్నారు. గురువారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఈనెల 8న మహిళ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

మొక్కజొన్న చేను దగ్ధం

గూడూరు: మండలంలోని బ్రాహ్మణపల్లి సమీప ఇప్పల్‌తండా శివారులో జాటోతు సర్దార్ అనే రైతు ఎండిన మొక్కజొన్న చేనుకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. గుర్తించిన సమీప తండావాసులు వెంటనే ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

గార్ల: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు వినతిపత్రం అందజేశారు.

10న ఇసుక వేలం

నర్సింహులపేట: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అక్రమంగా తరలిస్తు పట్టుబడిన సుమారు 15ట్రాక్టర్ల ఇసుకను ఈనెల 10న వేలం వేస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో హాజరు కావాలని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్య తీసుకొని, తక్షణమే పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కేలోతు సాయికుమార్, గుగులోతు సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఆకుల ఉమామహేశ్వర్‌కు డీఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, బాలు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మరిపెడ రూరల్: ఏప్రిల్ నెలలో మహనీయులు జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సభలను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దుడ్డెల రామూర్తి అన్నారు. గురువారం మండలం అబ్బాయిపాలెం గ్రామ మహిళ కేవీపీఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జిన్నా లచ్చయ్య, నందిపాటి నవీన్, వెంకటేష్, సుజాత, ఉపేంద్ర, సోమయ్య పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నెల్లికుదురు: స్త్రీ, పురుష సమానత్వం కోసం ప్రతీ ఒక్కరూ పోరాడాలని పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలకుంట్ల దుర్గమ్మ పిలుపునిచ్చారు. ఈమేరకు ఈనెల 8న శ్రామిక మహిళా పోరాట దినం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గురువారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

ప్రజాఉద్యమాలు నిర్వహిస్తున్న ఎంసీపీఐ

కేసముద్రం: దేశవ్యాప్తంగా ఎంసీపీఐ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యుడు సింగతి సాంబయ్య అన్నారు. గురువారం కేసముద్రంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కందుకూరి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య, బానోతు లాలు, ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి మొగిలి, ప్రియాంక పాల్గొన్నారు.

జీపీ ట్రాక్టర్‌ను ఇంటికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్

దంతాలపల్లి: మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ నెహ్రూనాయక్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను తీసుకెళ్లిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. నెహ్రూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ పంచాయతీలో అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్పంచ్, కార్యదర్శులు సంతకం చేసి ట్రాక్టర్లు తెచ్చామన్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఈఎంఐలు చెల్లించలేదన్నారు. ఇప్పుడు తమ అవసరాలకు లోన్ కోసం బ్యాంక్‌కు వెళ్తే, నీ పేరుపై లోన్ ఉందని, అది చెల్లిస్తేనే కొత్త లోన్ వస్తుందని బ్యాంక్ అధికారులు తెలిపారన్నాడు. దీంతో జీపీ ట్రాక్టరును ఇంటికి తీసుకెళ్లినట్లు నెహ్రూనాయక్ తెలిపాడు.ఈ విషయం జీపీ కార్యదర్శి మల్లికార్జున్ ఉన్నత అధికారులకు తెలియజేశాడు.

జయప్రదం చేయాలి

గూడూరు: ఈనెల 11న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే ప్రతిఘటన పోరాట సారథి రాయల సుభాస్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభ వాల్‌పోస్టర్లను మండల కేంద్రంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమాక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి శ్రీశైలం మాట్లాడారు.

దోపిడీపై పోరాడుదాం..

గంగారం: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో దోపిడీపై పోరాడుదామని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి అన్నారు. రాయల సుభాష్ చంద్రబోష్ 9వ వర్ధంతి సందర్భంగా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గంగారం, కొత్తగూడ సంయుక్త మండల కార్యదర్శి పూణెం ప్రభాకర్, రమేష్ పట్నాయక్ పాల్గొన్నారు.

బాల్యమిత్రుల ఆర్థికసాయం



మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన గుడిసె శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందాడు. దీంతో మీమున్నామంటు ముందుకు వచ్చిన మృతుడి బాల్యమిత్రులంతా కలిసి అండగా నిలబడ్డారు. గురువారం బాధిత కుటుంబానికి రూ.21వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు గండి వీరభద్రం, చంద్రుబాబు, విజయలక్ష్మీ, ఉమారాణి, కాంతారావు, రవికుమార్, హరి, పరిపూర్ణాచారి పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడి మృతి

మహబూబాబాద్ రూరల్: సీపీఎం సీనియర్ నాయకుడు, మహబూబాబాద్ టూ టౌన్ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందాడు. ఆయన మృతికి సీపీఎం జిల్లా కమిటీ సంతాపం ప్రకటిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు.

బాలసదానికి అనాథ బాలిక

గూడూరు: మండలంలోని రాజనపల్లిలో అనాథ బాలిక తనకు రక్షణ కల్పించండి అంటూ 1098 చైల్డ్‌హెల్ప్‌లైన్‌కు గురువారం సమాచారం వచ్చింది. వెంటనే చైల్డ్‌హెల్ప్‌లైన్ రాజనపల్లికి చేరుకొని బాలికను గుర్తించారు. ఆ బాలిక వివరాలు తెలుపలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని గుర్తించిన సభ్యులు గ్రామ అంగన్‌వాడీ టీచర్ విమల ద్వారా జిల్లా కేంద్రంలోని బాలసదానికి చేర్చారు. బాలిక పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని గూడూరు సీడీపీఓ నీలోఫర్ అజ్మీ తెలిపారు.

హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి

కురవి/బయ్యారం: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆరో తరగతికి ప్రవేశ పరీక్ష ఈనెల 16న ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 7వ తేదీ నుంచి సంబంధిత వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సీరోలు, కురవి పాఠశాలల ప్రిన్సిపాళ్లు సంతోష్‌సోని, బి.లాలు గురువారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

బిల్లును వెనక్కి తీసుకోవాలి

మహబూబాబాద్: వ్యవసాయ మార్కెట్ ముసాయిదా బిల్లును వెనక్కి తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేఎం నాయకులు సక్రు, నాగేశ్వర్‌రావు, సుధాకర్ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గుజ్జు దేవేందర్, రాజన్న, వీరన్న, బాబు, భాస్కర్ పాల్గొన్నారు.